## ఇంటి స్థలాల రిజిస్ట్రేషన్లు విప్లవాత్మక నిర్ణయం..!

- జగన్ ప్రభుత్వంలో ప్రజల జీవన ప్రాణాలు మెరుగుపడ్డాయి
- నాలుగేళ్లలో రూ.2.5 లక్షల కోట్లు మహిళాల బ్యాంకు ఖాతాల్లో జమ
- రిజిస్ట్రేషన్ దస్తావేజుల పంపిణీలో మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ, మార్చి 5 ప్రభాతవార్త


కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి


లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ దస్తావేజులను అందిస్తున్న దృశ్యం

నవరత్నాలు- పేద లందరికీ ఇళ్లు పథకం కింద పంపిణీ చేసిన ఇంటిస్థలాలను రిజిస్ట్రేషన్ చేసి లబ్ధిదారులకు ఆస్తిను అప్పగించడం జగన్ ప్రభుత్వం తీసు కున్న విప్లవాత్మకమైన నిర్ణయమని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. పట్టణంలోని స్థానిక మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఆయన ఉరవకొండ పట్టణంలోని 222 మంది ఇంటిస్థలాల లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ దస్తావేజులను స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ స్థలాలకు ఉచితంగా రిజిస్ట్రేషన్ చేయించడం ద్వారా క్రయ విక్రయాలకు లబ్ధిదారులకు సంపూర్ణ హక్కు లభిస్తుందన్నారు. ఉరవకొండ ప్రాంతంలో ఇచ్చిన ఇంటిస్థలం 5 లక్షల రూపాయలు విలువ చేస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి పేద ప్రజల జీవితాల్లో పెను మార్పులు తీసుకొచ్చారని ఆయన దేశంలోని ఏ ఇతర రాష్ట్రాల్లో అమలుకాని విప్లవాత్మక నిర్ణయాలతో చరిత్ర సృష్టించారన్నారు. సీయం జగన్ గడిచిన నాలుగేళ్లలో మహిళల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా 2.5 లక్షల కోట్ల రూపాయలను జమ చేశారన్నారు. 125 సార్లు బటన్ నొక్కిన జగన్ మళ్లీ అధికారంలోకి వస్తే 300 సార్లు బటన్ నొక్కడానికి కూడా సిద్దంగా ఉన్నారన్నారు. జగన్ ప్రభుత్వంలో మేలు జరిగిందని అనుకుంటే ఆయన్ను మరొకమారు ఆశీర్వదించాలని కోరారు. ఎమ్మెల్యేగా కూడా గెలవలేని పవన్‌కళ్యాణ్‌కు జగన్‌ను విమర్శించే స్థాయి ఎక్కడిదన్న ఆయన చంద్రబాబు జగన్‌ను తిట్టడమే పనిగా పెట్టుకున్నారని వాపోయారు. పట్టణంలో కోర్టులోవున్న భూమి కేసు త్వరలో పరిష్కారమవుతుందని మరో 300 మందికి పట్టాలు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మీనుగ లలిత, ఎంపీపీ యం.నరసింహులు, జెడ్పీటీసీ ఏ.సి.పార్వతమ్మ, ఎంపీడీఓ యం.డి.అమృత్‌రాజ్, తహశీల్దార్ కంచె శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్, టౌన్ బ్యాంకు అధ్యక్షుడు చంగల మహేష్, మాజీ ఎంపీపీ చందా చంద్రమ్మ, ఎంబీసీ, కురుబ కార్పొరేషన్ల డైరెక్టర్లు జోగి వెంకటేష్, కె.గోవిందు, మండల కో ఆప్షన్ సభ్యుడు పామిడి సలీమ్, వక్ఫ్‌బోర్డు సభ్యులు జి.యం.ఎస్.మీరాన్‌బాషా, వైఎస్సార్‌సీపీ పంచాయతీరాజ్, బీసీ విభాగాల జిల్లా అధ్యక్షులు యం.బసవరాజు, సి.పి.వీరన్న, వైసీపీ పట్టణ అధ్యక్షులు ఏ.సి.ఎర్రిస్వామి, మండల సమన్వయకర్త మూలగిరిపల్లి ఓబన్న, ఎంపీటీసీ జి.వన్నూరుసాబ్, వార్డు సభ్యులు భానుబేగం, వేల్పుల వాసుదేవుడు, పి.శర్మస్, నాయకులు కురుబ ప్రకాష్, మైనుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ అంశాన్ని మేనిఫెస్టోలో పెట్టండి

- ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్‌కు విన్నవించిన యుటీఎఫ్ నాయకులు

ఉరవకొండ, మార్చి 5 ప్రభాతవార్త


ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్‌కు వినతిపత్రం అందిస్తున్న యుటీఎఫ్ నాయకులు

త్వరలో జరిగే సార్వత్రిక ఎన్ని కల తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టో లో సీపీఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తామ న్న హామీను చేర్చాలని కోరు తూ ఉరవకొండ ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్‌కు ఐక్య ఉపా ధ్యాయ ఫెడరేషన్ (యుటీఎఫ్) వినతిపత్రం అందించింది. మంగళవారం సాయంత్రం వారు మండల పరిధిలోని పెద్ద కౌకుంట్ల గ్రామంలో ఎమ్మెల్యేను ఆయన స్వగృహంలో కలిసిన యుటీఎఫ్ జిల్లా సహాధ్యక్షులు రామప్పచౌదరి నేతృత్వంలోని బృందం సీపీఎస్ ద్వారా ఉద్యోగ, ఉపాధ్యాయులు ఎదుర్కొం టున్న సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు. మేనిఫెస్టోలో ఓపీఎస్ విధానా న్ని పునరిద్ధరిస్తామని స్పష్టమైన హామీతోపాటు కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సర్వీసులను రెగ్యులరైజ్‌చేసి పెన్షన్, గ్రాట్యూటీ సౌకర్యాలు కల్పించే అంశాన్ని కూడా చేర్చేలా చొరవ చూపాలన్నారు. ఏ పార్టీ అయితే ఓపీఎస్ అమలు చేస్తామని స్పష్టమైన హామీ ఇస్తుందో ఆ పార్టీకే ఎన్నికల్లో మద్దతు పలకాలని నిర్ణయించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో వివిధ శాఖల్లో 11లక్షలమంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని వారిలో అందు లో దాదాపు ఐదున్నర లక్షలమంది రెగ్యులర్ ఉద్యోగులు కాగా మిగిలినవారు కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులన్నారు. రెగ్యులర్ ఉద్యోగులలో కూడా 3 లక్షల మందికి 2004లో ప్రారంభమైన కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం అమలు జరుగుతున్నదన్నారు. ఈ పెన్షన్ విధానంవల్ల ఉద్యోగులకు ఏ మాత్రమూ లాభం లేకపోగా వారి జీవిత చరమాంకంలో భద్రత లేకుండా పోతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జీపీఎస్ అనే మరో కొత్త పెన్షన్ విధానం ప్రకటించినప్పటికీ అది కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానమేతప్ప మరొకటి కాదన్నారు. దానివల్ల ఉద్యోగులకు భద్రత అభించదని 2004కు ముందు అమలైన పాత పెన్షన్ విధానం అందరికీ శ్రేయస్కరం అన్నారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం అమలువల్ల ఉద్యోగులకు జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించి రాజస్థాన్, చత్తీస్‌ఘఢ్, జార్ఖండ్, హిమాచల్‌ప్రదేశ్, పంజాబ్, సిక్కిం రాష్ట్రాలు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ, విడపనకల్లు, వజ్రకరూరు మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జయరాములు, శ్రీనివాసులు, రఘు, లక్ష్మీనారాయణ, ఉమాపతి, నాగరాజు, మైలార్‌లింగ, రాము, వేణు, శ్రీధర్, రామచంద్ర, నరసింహులు, రవి, తిప్పన్న, రామచంద్ర, బాబు తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్రవాహనం అదుపుతప్పి వ్యక్తికి తీవ్రగాయాలు

- మెరుగైన చికిత్సకై జిల్లా కేంద్రానికి తరలింపు

ఉరవకొండ, మార్చి 5 ప్రభాతవార్త


తీవ్రంగా గాయపడిన ఎర్రప్ప

ఉరవకొండ-చిన్నముష్టూరు గ్రామాల మధ్య అనంతపురం-బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారిలో మంగళవారం ఉదయం ద్విచక్రవాహనం అదుపుతప్పి జరిగిన రోడ్డు ప్రమాదంలో వాహన చోదకుడు ఎర్రప్ప తీవ్రంగా గాయపడ్డాడు. విడపనకల్లు మండలం పాల్తూరు గ్రామానికి చెందిన ఎర్రప్ప బెలుగుప్ప మండలం అంకంపల్లి నుండి తన ద్విచక్రవాహనంలో స్వగ్రామానికి వెళుతుండగా హంద్రీనీవా కాలువ దాటిన తరువాత అతని ద్విచక్రవాహనం అదుపుతప్పి కిందపడి తీవ్రంగా గాయపడ్డాడు. దీంతో 108లో అతన్ని ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఇక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం వైద్యుల సూచనల మేరకు మెరుగైన చికిత్సకై జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు. ఘటనపై పోలీసులు ఆరా తీశారు.

## అభ్యర్థి మార్పు కోసం రోడ్డెక్కిన తెలుగు తమ్ముళ్లు..

- సర్వే ముసుగులో కార్యకర్తల మనోభావాలను దెబ్బతీశారు

మడకశిర టౌన్, మార్చి 5 ప్రభాతవార్త

మడకశిర టిడిపి అభ్యర్థి సునీల్‌కుమార్‌ను మార్చా లని కోరుతూ మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి వర్గం ఆందోళన కార్యక్రమాన్ని రోడ్డెక్కి ఉధృతం చేశారు. నిన్న మొన్నటి వరకు మార్చకపోతే మేము మారతాం లేదా మేము రాజీనామా చేస్తాం అంటూ పేర్కొంటూ వచ్చిన వారు నేడు ఏకంగా ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటనతో ఒక్కసారిగా ఉద్రిక్తత చోటు చేసుకుంది. వెంటనే మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి కొద్ది మంది కార్యకర్తలు కిరోసిన్ పోసుకొని నిప్పంటించుకుంటున్న చంద్రను వారించి అతనిని పక్కకు తీసుకెళ్లి పరిస్థితిని సద్దుమణిచారు. అనంతరం 15వేల మందితో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. సునీల్‌కుమార్ వద్దు నారా లోకేస్ ముద్దు అంటూ ప్లకార్డులను ప్రదర్శిస్తూ నిరసన ర్యాలీ చేపట్టారు. అదే విధంగా చంద్రబాబు ముద్దు మడకశిర అభ్యర్థి సునీల్‌కుమార్ వద్దు అంటూ నినాదాలు చేశారు. అధిష్టానం అభ్యర్థి విషయంలో పునరాలోచించాలని పలువురు కార్యకర్తలు డిమాండ్ చేశారు. నాలుగున్నర సంవత్సర కాలం పాటు పార్టీని కార్యకర్తలను కాపాడుకుంటూ వస్తున్న తిప్పేస్వామి వర్గాన్ని కాదని మూడు పార్టీలతో మమేకమైన వ్యక్తికి టికెట్ కట్టపెట్టడాన్ని ఆ పార్టీ శ్రేణులు జీర్ణించుకోలేకపోతున్నారు. కష్టించి పని చేయడానికి ఈ వర్గం అవసరం పదవికి మాత్రం ఏ నాడు పార్టీ కార్యక్రమంలో పాల్గొనని వర్గం వ్యక్తులకు కట్టబెట్టి సర్వే పేరును కార్యకర్తలని నడిరోడ్డున ముంచుతున్నారని పలువురు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. అధిష్టానం ఈ విషయంలో ఇద్దరు నేతలను సమన్వయపరిచి పరిస్థితిని చక్కదిద్దాల్సిందిపోయి మరింత అగ్గిని రాజేయడానికి ప్రయత్నిస్తూ ఉంది అని ఆరోపిస్తున్నారు. ఇలా అయితే పార్టీలో భవిష్యత్తులో పని చేసే వారికి గుర్తింపు ఉండదని, సర్వే పేరున ఏ ఒక్కడినో తెచ్చి పెట్టి అతనికి పార్టీకి పని చేయాలని ఆదేశించినప్పుడు మరి అధికార పార్టీపై ఏ కార్యకర్త పోరాటం చేయడానికి ముందుకు వస్తాడు అని పలువురు, కార్యకర్తలు ప్రశ్నించారు. అధిష్టానం అంటే నిరంకుశత్వంగా వ్యవహరించడం కాదు సమన్వయంగా వ్యవహరించాల్సింది పోయి పట్టు విడుపులు లేని పరిష్కారం చూపని వైనం పట్ల కార్యకర్తలు అయోమయంలో ఆందోళనలో మునిగిపోయారు. ఐదు మండలాల కన్వీనర్లు, మనోహర్, లక్ష్మినారాయణ, మద్దికుంటప్ప, కుమారస్వామి, దాసిరెడ్డి, జడ్పిటిసి ఉమేష్, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు భక్తర్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ్, కురువ సంఘం జిల్లా అధికార ప్రతినిధి గోవిందప్ప, మాజీ జడ్పిటిసి నరసింహమూర్తి, శ్రీనివాస్‌మూర్తి, జిల్లా నాయీబ్రాహ్మణ అధ్యక్షులు రామాంజినేయులు, మాజీ సర్పంచులు ప్రజెంట్ సర్పంచులు కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు మహిళలు వేలాది సంఖ్యలో పాల్గొన్నారు.

## చంద్రబాబుకు ధైర్యం ఉంటే పేదకూలీకి టికెట్ కేటాయించాలి అంటూ సవాల్

- నియోజకవర్గ సమన్వయ కర్త ఈరలక్కప్ప

మడకశిర టౌన్, మార్చి 5 ప్రభాతవార్త


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వైసీపీ సమన్వయ కర్త ఈరలక్కప్ప

నియోజకవర్గంలో నేను అందరివాడను ఏ ఒక్కరి చెప్పు చేతుల్లో పని చేసే వ్యక్తిని కాదు నేను ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశించిన అడుగు జాడల్లో నడిచే వ్యక్తిని అంటూ మడకశిర నియోజకవర్గం సమన్వయ కర్త ఈరలక్కప్ప పేర్కొన్నారు. మంగళవారం మడకశిర రోడ్లు భవనాల శాఖ విశ్రాంతి భవనంలో ఈరలక్కప్ప పత్రికా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాను ఐదు మంది చెప్పు చేతుల్లో ఉన్నానని ప్రచారం చేయడాన్ని తప్పు పట్టారు. అందరిని కలుపుకొని మడకశిరలో వైకాపా జెండా ఎగురవేయడానికి కృషి చేస్తానే తప్ప ఏ ఒక్కరి నీడ నేను ఉండాలని, భావించను. ఉపాధి కూలీ అయిన నన్ను ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి గుర్తించి నాకు మడకశిర నియోజకవర్గ సమన్వయ కర్తగా బాధ్యతలు అప్పగించారని ఆ బాధ్యతను నెరవేర్చడంలో అందరినీ కలుపుకోవడంలో తాను ముందుండి నడుస్తానని ఆయన పేర్కొన్నారు. సమన్వయకర్తగా నన్ను ప్రకటించిన వెంటనే ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామిని కూడా కలిసానని నాకు సహకారం అందించాలని కోరగా అతను ఇంకా సమయం ఉంది అని పేర్కొనడం జరిగిందని, త్వరలోనే మరో మారు కలుస్తానని కూడా ఆయన చెప్పుకొచ్చారు. సోమవారం పెనుకొండలో మాజీ ముఖ్యమంత్రి బాబు కియా ఫ్యాక్టరీ వద్ద జరిగిన సభలో తను విద్యావంతులకు, ధనవంతులకు టికెట్లు ఇచ్చానని చెప్పడం కాదు నాలాంటి పేద కూలీకి ఉపాధి కూలీకి టికెట్ ఇవ్వగలవా అంటూ సవాల్ కూడా విసిరారు. ఈ కార్యక్రమంలో పార్టీ పరిశీలకుడు పోకల అశోక్ కుమార్, ప్రసాద్‌రెడ్డి, మాజీ మంత్రి నర్సిగౌండ్, ఒక్కలిగ కార్పోరేషన్ చైర్‌పర్సన్ నళినిరంగే గౌడ్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శిలు రవిశేఖర్‌రెడ్డి, రంగే గౌడ్, సర్పంచు వాగేష్, మాజీ జడ్పిటిసి శివకుమార్, జడ్పిటిసిలు అనంతరాజు, నరసింహమూర్తి, కన్వీనర్ పుట్ట కామప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఆగ్నికి ఆహుతి అయిన వరిగడ్డివాము

పుట్టపర్తి టౌన్ మార్చి 05 ప్రభాతవార్త


మంటల్లో తగలబడుతున్న గడ్డివాము

పుట్టపర్తి మున్సిపాలిటీలోని ఎనుములపల్లిలో విరిగడ్డివాము అగ్నికి ఆహుతి అయిన ఘటన చోటు చేసుకుంది. మంగళవారం రైతు రామచంద్రకు చెందిన విరిగడ్డి వాము అగ్నికి అవుతుండగా స్థానికులు గమనించి అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న సిబ్బంది మంటలు అదుపు చేయగా అప్పటికే దాదాపు 75శాతం కాలిబూడదైంది. రైతు రామ చంద్ర మాట్లాడుతూ అసలే వేసవికాలం కాండం తో పశుగ్రాసం దొరకడం ఘఘనమేనంటూ ఆవేదన వ్యక్తం చేశారు. గత వారం రోజుల క్రితం 3000 రూపాయల చొప్పున ఐదు ఎడ్లబడ్లతో వరిగడ్డిని కొనుగోలు చేసి ఇక్కడ వామి వేయడం జరిగిందన్నారు. అంతలోనేఇలాజరగడం దురదృష్టమని దాదాపు వేలరూపాయలు నష్టం జరిగిం దని ప్రభుత్వం ఆదుకోని సహాయ సహకారాలను అందించాలని రైతు రామచంద్ర కోరారు.

## ఉరి వేసుకొని మహిళ మృతి


మృతి చెందిన మహిళను పరిశీలిస్తున్న సిఐ సుబ్బరాయుడు

**గోరంట్ల, మార్చి 5 ప్రభాతవార్త :** ఆర్థిక పరిస్థితి బాగలేదన్న కారణంతో మహిళ ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన గోరంట్ల పట్టణంలో చోటు చేసుకుంది. సిఐ సుబ్బరాయుడు తెలిపిన వివరాల మేరకు.. పట్టణంలో కాయగూరల మార్కెట్ వీధుల్లో నివాసమున్న రోషన్ కార్పోరేటర్ పని చేసుకుంటూ జీవనం సాగిస్తు న్నారు. రోషన్ భార్య షేక్ అయిషా తన అక్క చెల్లెల్లు ఆర్థికంగా బాగు న్నారని తనభర్త కార్పెంటర్‌పనిచేసి సంపాదనతో తమ ఇద్దరి పిల్లల చదువులు, జీవనం సాగడం భారంగా ఉందని ఒకబుక్‌లో రాసి మంగళవారం మధ్యాహ్నం ఎవరులేనిసమయంలో ఇంటి వాకిలికి బీగంవేసి ఇంట్లోఫ్యాన్‌కుచీరతో ఉరివేసుకుని మృతిచెందింది. చుట్టు పక్కన ఉన్న వాళ్లు బీగం పగలగొట్టి కిందకుదించిచూడగా మృతి చెందినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారని వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## విద్యుదాఘాతంతో వివాహిత మృతి..!

- ఇంట్లో బండలు తుడుస్తుండగా తెగిపడిన కరెంటు వైరు తగిలి షాక్
- ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి

ఉరవకొండ, మార్చి 5 ప్రభాతవార్త


కరెంటు షాక్‌తో మృతి చెందిన ఆరేటి అనిత. ఇన్‌సెట్‌లో అనిత (ఫైల్‌ఫోటో)


బాధిత కుటుంబాన్ని ఆసుపత్రిలో పరామర్శిస్తున్న టీడీపీ సీనియర్ నేత పయ్యావుల శ్రీనివాసులు

విద్యుదాఘాతంతో వివాహిత ఆరేటి అనిత (34) మృతి చెందిన ఘటన మంగళవారం ఉదయం పట్టణంలో చోటు చేసుకుంది. మృతురాలి కుటుంబ సభ్యులు, పోలీసుల ద్వారా తెలిసిన మేరకు వివరాల్లోకి వెళితే... పట్టణంలోని 10వ వార్డు కాలనీలోని పాఠశాల సమీపంలో నివాసముండే ఆరేటి అనిత ఉదయం ఇంట్లో బండలు తుడుస్తుండగా తెలిపడిన కుట్టుమిషన్ మోటారుకు చెందిన కరెంటు తీగను ఆమె తాకిన క్రమంలో విద్యుత్ షాక్ తగిలి అపస్మారక స్థితికి చేరుకుంది. దీంతో కుటుంబ సభ్యులు స్థానికుల సాయంతో ఆటోలో ప్రభుత్వాసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ ఆమె మృతి చెందింది. మృతురాలి భర్త భాస్కర్ ప్రైవేటు డ్రైవర్‌గా పనిచేస్తుండగా ఆమెకు ఇద్దరు కుమారులు మనోజ్, భానుతేజ ఉన్నారు. మృతురాలి భర్త భాస్కర్ ఇచ్చిన పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని శవపరీక్షల అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

**బాధిత కుటుంబాన్ని పరామర్శించిన పయ్యావుల శ్రీనివాసులు :** కాగా కరెంటు షాక్‌తో వివాహిత అనిత మృతి చెందిన విషయం తెలియగానే టీడీపీ సీనియర్ నేత పయ్యావుల శ్రీనివాసులు ప్రభుత్వాసుపత్రికి చేరుకొని మృతదేహాన్ని సందర్శించిన అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రమాదం ఎలా జరిగిందో తెలుసుకున్న ఆయన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన వెంట టీడీపీ నాయకులు ప్యారం కేశవానంద తదితరులు ఉన్నారు.

## చేతివృత్తులకు పూర్వవైభవం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం..!

- వడ్డేర్లు, కార్పెంటర్లతో ఆత్మీయ సమావేశాల్లో టీడీపీ సీనియర్ నేత పయ్యావుల శ్రీనివాసులు

ఉరవకొండ, మార్చి 5 ప్రభాతవార్త


వడ్డేర్లతో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ సీనియర్ నేత పయ్యావుల శ్రీనివాసులు

చేతివృత్తులకు పూర్వవైభవం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని టీడీపీ సీనియర్ నేత పయ్యావుల శ్రీనివాసులు అన్నారు. మంగళవారం ఆయన చాబాల రోడ్డులోగల పంక్షన్ హాల్‌లో వడ్డేర్లు, వాల్మీకి కళ్యాణ మండపంలో కార్పెంటర్లతో ఆత్మీయ సమావేశాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పయ్యావుల శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న సమయంలోనే నారా చంద్రబాబునాయుడు చేతివృత్తులకు పెద్దపీట వేసి రాయితీతో పనిముట్లను, వివిధ కార్పొరేషన్ల ద్వారా జీవనోపాధుల కోసం రుణాలను అందించి ప్రోత్సహించిందన్నారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత చేతివృత్తులకు ప్రోత్సాహం కరువై తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి వస్తోందన్నారు. రాష్ట్రంలో టీడీపీ-జనసేన ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే చేతివృత్తులకు ప్రోత్సాహకాలు లభిస్తాయని త్వరలో జరిగే ఎన్నికల్లో పయ్యావుల కేశవ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులతోపాటు ఆయా వృత్తి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## రాత్రిపూట ఎక్కువ సమయం చదవకుండా ప్రశాంతంగా నిద్రపోండి..!

- విద్యార్థులకు సూచించిన ప్రభుత్వ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ విశ్వనాథ్‌రెడ్డి - రాకెట్ల హైస్కూల్‌లో 'మానసిక ఒత్తిడిను అధిగమించడం ఎలా' అంశంపై అవగాహన

ఉరవకొండ, మార్చి 5 ప్రభాతవార్త


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న మానసిక వైద్య నిపుణులు డాక్టర్ విశ్వనాథ్‌రెడ్డి

పరీక్షల సమయంలో రాత్రిపూట ఎక్కువ సమయం చదవరాదని తొందరగా చదువు ముగించి ప్రశాంతంగా నిద్రపోవాలని ప్రభుత్వ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ విశ్వనాథ్‌రెడ్డి సూచించారు. మండల పరిధిలోని రాకెట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం 'పరీక్షల సమయంలో మానసిక ఒత్తిడిను అధిగమించడం ఎలా' అనే అంశంపై పాఠశాల హెచ్‌ఎం షకీలాబాను అధ్యక్షతన విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ విశ్వనాథరెడ్డి మాట్లాడుతూ సంవత్సరం అంతా బాగా చదవాలని కేవలం పరీక్షల సమయంలో చదవడంవల్ల ప్రయోజనం ఉండదన్నారు. విద్యార్థులు టీవీలు, సెల్‌ఫోన్లకు దూరంగా ఉండాలని, మంచి పోషకాహారం భుజించాలని ఒత్తిడికి గురికాకూడదని ఒత్తిడికు గురైతే మానసిక అనారోగ్యం పాలవుతారని అన్నారు. పరీక్షల్లో ఫెయిల్ అయినంత మాత్రాన తొందరపాటు నిర్ణయాలు తీసుకోవడం సరికాదన్నారు. ఏదైనా మానసిక అనారోగ్య సమస్యలు తలెత్తిన వెంటనే వైద్యులను సంప్రదించాలని, సమస్య ముదిరే వరకు నిర్లక్ష్యం చేయవద్దన్నారు. అంతకు మునుపు ఆయన స్థానిక పీహెచ్‌సీలో డాక్టర్ పావని అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన 'ప్రశాంతమైన నిద్ర-ఆరోగ్యంపై ప్రభావం' అనే అంశంపై ఆరోగ్య సిబ్బందికు అవగాహన కల్పించారు. నిద్రలేమివల్ల అనేక మానసిక సమస్యలు తలెత్తుతాయని కోపం, చికాకు పెరగడం, ఆకలి తగ్గడం చివరకు ఆత్మహత్యకు దారి తీయడం జరుగుతుందని వివరించారు. ప్రతిరోజు ఉదయం 6 నుండి 8 గంటలు నిద్రపోవాలని, టీ, కాఫీ, మద్యపానం ధూమపానం, ఎక్కువగా టీవీ చూడటంవల్ల వాటికి దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌ఓ నాగరంగయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్.యండి.షఫీ తదితరులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో కార్యక్రమాన్ని పర్యవేక్షించిన జిల్లా వైద్యాధికారి

పుట్టపర్తి రూరల్ మార్చి05 ప్రభాతవార్త


కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్న దృశ్యం

పుట్టపర్తి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలోని బత్తలపల్లి, పెదపల్లి, పుట్టపర్తిలోని గోకులం నందు జరుగు పల్స్‌పోలియో కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఇంటింటి సర్వేను జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్వీ కృష్ణారెడ్డి పర్యవేక్షించారు. అప్పుడే పుట్టిన బిడ్డ నుండి 5సంవత్సరాలలోపు పిల్లలుఅందరు వ్యాక్సిన్ వేయించుకున్నదిలేనిది విచారించి అపుడే పుట్టినబిడ్డనుండి 5 సంవత్సరాలలోపుపిల్లలు అందరు పోలియోచుక్కలు వేయించుకునేలా వైద్య సిబ్బంది చుడాలన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని పోలియో వ్యాధి నుండి అంగవైకల్యం బారిన పడకుండా ఆరోగ్యవంతమైన జీవితాన్ని తమపిల్లలకి ఇవ్వాలనికోరారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ నగేష్, పిహెచ్ లలిత కుమారి, ఆరోగ్య పర్యవేక్షకులు వెంకట రమణ చంద్రకళ, ఎంఎల్‌హెచ్‌పి రాథ, ఆరోగ్య పర్యవేక్షకులు సుహాసిని, జ్యోతి అంగన్వాడి టిచర్స్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## సత్యసాయి ప్రేమామృత భవనం ప్రారంభం

పుట్టపర్తి రూరల్ మార్చి05 ప్రభాతవార్త


సమావేశంలో మాట్లాడుతున్న ఆర్జే రత్నకర్

సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా జక్కేపల్లిలో ఏర్పాటు చేసిన ప్రేమామృత సేవా నిలయం భవనాన్ని మంగళవారం మేనేజింగ్ ట్రస్టీ ఆర్జే రత్నకర్ ప్రాంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1962 లో బాబా ఈ ప్రాంతాన్ని సందర్శించినప్పటి నుండి ఈ ప్రాంతంలో సేవా కార్యక్రమాలు నిర్వరామంగా జరుగుతున్నాయని తెలిపారు. కేవలం 9నెలలవ్యవధిలోనే ఇలాంటి అద్భుతమైన సేవా మందిరాన్ని నిర్మించడం స్వామీమీద వారికిగల విశ్వాసానికి నిదర్శనమన్నారు. రైతులను సంక్షేమాన్ని దృష్టిలో ఎరువుల సేకరణ, భూసార పరీక్షలు నిర్వహించడం, నిర్వహించడం వంటి కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు మధ్యాహ్న భోజనపథకాన్ని అందుబాటులోకి తెచ్చామన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతిరోజు 500 మందికి భోజన వసతి కల్పించామన్నారు. కరోనా సమయంలో ఉత్తమ సేవలందించిన సభ్యులకు 'సాయివారియర్' అనే బిరుదుతో పాటు జ్ఞాపికను అందచేశారు. అనంతరం ఎంపిక చేసిన సభ్యులకు కుట్టు మిషన్‌లు, గ్రైండర్‌లు, రైతులకు మందు పిచికారి చేసే యంత్రాలు, గడ్డి కోయు యంత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 2000మంది సేవాదళ్ సభ్యులు, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## సమస్యలపై వచ్చిన వారికి కండువాలు వేయడం మంత్రికే చెల్లు

- వాలెంటీర్లకు ఇంటి పట్టాల ఆశ చూపి బలవంతపు చేరికలు
- ప్రజలు మీకు బుద్ధి చెప్పడానికి సిద్ధం
- పెనుకొండ టిడిపి, జనసేన ఉమ్మడి అభ్యర్థి సవిత

పెనుకొండ, మార్చి 5 ప్రభాతవార్త



మాట్లాడుతున్న సవిత

సమస్యలపై వచ్చిన వారికి కండువాలు వేయడం మంత్రి ఉషాశ్రీ చరణ్‌కే చెల్లుతుందని తెలుగుదేశం పార్టీ పెనుకొండ అభ్యర్థి సవిత అన్నారు. శుక్రవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వాలెంటీర్లకు ఇంటి పట్టాల ఆశ చూపి పార్టీలోకి బలవంతంగా చేరికలు చేయడం సిగ్గు చేటన్నారు. కళ్యానదుర్గంలో వాలెంటీర్లకు ఎన్ని పట్టాలిచ్చారో వారు గుర్తించాలన్నారు. పోలీసులు అధికారులు వాలెంటీర్ల వ్యవస్థలను అడ్డుపెట్టుకొని భయపెట్టి బలవంతంగా పార్టీలోకి చేర్చుకుంటే ప్రజలు ఓట్లు వేయరని ఆమె అన్నారు. వైఎస్‌ఆర్‌సిపి కార్యకర్తలకే కండువాలు వేయడం కర్ణాటక వారిని పార్టీల్లో చేర్చినట్లు ఫోటోలు వేసుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. సంక్షేమ పథకాలను ఆపేస్తాం అంటూ భయపెట్టి కండువాలు వేయడం మంత్రి ఉషాశ్రీ చరణ్‌కు తగునా అని ఆమె ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు వైఎస్‌ఆర్‌సిపికి తగిన బుద్ధి చెబుతారని ఆమె అన్నారు.

## ప్రతి ఒక్కరికీ కంటి వెలుగులు ప్రసాదించడమే రోటరీ క్లబ్ లక్ష్యం

ధర్మవరం రూరల్, మార్చి 5 ప్రభాతవార్త


కరపత్రాలను విడుదల చేస్తున్న దృశ్యం

ఈ నెల 10వ తేది పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలల్లో ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఉచిత కంటి ఆపరేషన్ల వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు అధ్యక్షులు బి.జయసింహా, కార్యదర్శి డి.నాగభూషణ, కోశాధికారి వై.సుదర్శన్ గుప్తా తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని సాంస్కృతిక మండలిలో రోటరీ క్లబ్ శిబిరం కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఇప్పటివప వరకు మా రోటరీ క్లబ్ తరపున దాదాపుగా 32,500 మందికి ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహించామని తెలిపారు. కంటి ఆపరేషన్లకు వచ్చు రోగులు తమ వెంట ఆధార్ కార్డు లేదా రేషన్‌కార్డు లేదా ఓటర్ కార్డు, రెండు జిరాక్స్ కాపీలు, ఫోటోలు మూడు, ఫోన్ నెంబర్‌తో గల చిరునామాతో రావాలని తెలిపారు. ఈ శిబిరంలో ఆపరేషన్‌కు ఎంపికైన వారికి ఉచితంగా ఆపరేషన్‌తోఆపటు ఉచితంగా అద్దాలు కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

## టిడిపి నాయకులు కార్యకర్తల ర్యాలీ

అగళి, మార్చి 5 ప్రభాతవార్త


ర్యాలీగా వెళ్తున్న దృశ్యం

తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ సునీల్‌కుమార్‌ను తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు ప్రకటించారు. అతని అభ్యర్థిత్వాన్ని ప్రకటించిన నాటి నుంచి నియోజకవర్గంలో నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. గత ఐదేళ్లుగా ప్రస్తుత ఎమ్మెల్యే చేస్తున్న అవినీతి అరాచకాలను ప్రశ్నించకపోవడంతోపాటు తెలుగుదేశం పార్టీ అభ్యున్నతికి కృషి చేయకుండా వైఎస్‌ఆర్‌సిపి నాయకులను, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కుమ్మక్కైన వారికి తెలుగుదేశం పార్టీ టికెట్ కేటాయించారని, మండల టిడిపి నాయకులు జడ్పిటిసి ఉమేష్, కన్వీనర్ కుమారస్వామి, మండల నాయకులు ప్రశ్నించారు. అందుకు మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయుకులు, కార్యకర్తలు మంగళవారం రోజు అగళి బస్టాండ్‌ప్రాంతంలో కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం అగళి నుంచి మడకశిర వరకు బైక్‌ర్యాలీని నిర్వహించి సునీల్ అభ్యర్థిత్వాన్ని మార్చాలని కొత్తవారికి అవకాశం కల్పించాలని పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు మండలంలో వందలాది మంది తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి ఈరన్న తనయుడు సునీల్‌కుమార్ అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకించారు. పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు ఎక్కడోఉండి కేవలంఐవిఆర్ సర్వే అని అనిల్‌కుమార్‌కు టికెట్‌ప్రకటించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ జాతీయఅధ్యక్షులు నారాచంద్రబాబునాయుడుబాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ పేరిట ప్రతి ఇంటికీ వారు ప్రకటించిన ఆరు గ్యారెంటీలను తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. ఒక బూతులో 300 మంది సభ్యులు ఉంటే అందులో 150 మంది తెలుగుదేశంపార్టీ వారుఉంటారు. మిగతా150మంది కాంగ్రెస్, వైఎస్‌ఆర్‌సిపి వారుఉంటారు. వారికి కూడా భవిష్యత్తు గ్యారెటీ పేరిట వివరాలని వివరించి వారి ఫోన్‌నెంబర్లను సేకరించారు. వారి ఫోన్ నెంబర్లకు ఓటిపిలు వచ్చాయి. ఆ నెంబర్లను తీసుకుని సర్వే చేస్తే వైఎస్‌ఆర్‌సిపి కాంగ్రెస్ పార్టీ వారు సునీల్‌కు టికెట్ ఇవ్వాలని మద్దతు ప్రకటించారు కానీ ఓట్లు వేయలేదు కదా అని ప్రశ్నించారు. ఇలా ఎమ్మెల్సీ వర్గానికి టికెట్ ఇవ్వక ఈరన్న వర్గానికి టికెట్ ఇస్తే వారిద్దరు ఘర్షణ పడతారు వైఎస్‌ఆర్‌సిపి విజయం సాధిస్తుందని వారి ధీమా. కానీ చంద్రబాబునాయుడు గతంలో సమన్వయ కమిటీ సభ్యుల ఆమోదం మేరకు టికెట్లు కేటాయించే వారు అది కాదనక ఐవిఆర్ సర్వే అంటే మేముఎక్కడికిపోవాలని నియోజకవర్గం తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు. ఐదు మండలాల్లో తెలుగుదేశ ంపార్టీ కార్యకర్తలు, సీనియర్ నాయకులు, సమన్వయ కమిటీ సభ్యులు కన్వీనర్లు, ప్రధాన కార్యదర్శిలు క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, బూత్ ఇన్‌చార్జ్‌లు, తెలుగుదేశం క్యాడర్ అభిప్రాయం మేరకు టికెట్ కేటాయించాలని ర్యాలీ నిర్వహించారు.

## శేషవాహనంపై శ్రీబుగ్గరామలింగేశ్వరుడు

తాడిపత్రిఅర్బన్, మార్చి 5 ప్రభాతవార్త



శేషవాహనంపై పరమేశ్వరుడు

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా పట్టణ సమీపంలోని పెన్నా నది తీరాన వెలసిన శ్రీబుగ్గరామ లింగేశ్వరస్వామి మంగళవారం రాత్రి శేషవాహనంపై భక్తులకు దర్శన మిచ్చారు. ఉదయం అర్చకులు చంద్రశేఖర్‌శర్మ, నందుస్వామి, రామ కృష్ణశర్మలు స్వామివారికి అభి షేకాలు, అర్చనలు నిర్వహించి అనం తరం ప్రత్యేక పుష్పాలతో అలంకరిం చారు. అలాగే శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారిని అర్చకులు మహేష్‌శర్మ, రవిశర్మ, తేజస్వామి, గంగాధర్ శర్మలు ప్రత్యేకంగా అలంకరించి కుంకుమార్చనలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయస్వామి, నవగ్రహాలకు అర్చకులు శంకరయ్యశర్మ, గిరిశర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా ఉదయం స్వామివారు వాసుకి వాహనంపై దర్శనమిచ్చారు. రాత్రి స్వామివారు శేషవాహనంపై పురవీధుల్లో విహరించారు. పెద్దఎత్తున భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

## బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం

తాడిపత్రిఅర్బన్, మార్చి 5 ప్రభాతవార్త



ప్రచారం నిర్వహిస్తున్న టిడిపి కౌన్సిలర్లు

పట్టణంలోని 23వవార్డు టైలర్స్ కాలనీలో మంగళవారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి కౌన్సిలర్లు, నాయకులు ఇంటింటా తిరుగుతూ రానున్న ఎన్నికల్లో జె.సి అశ్మిత్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టనున్న మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి రైతుకు ఏడాదికి 20 వేల రూపాయలు, తల్లికి వందనం పథకం కింద ప్రతి విద్యార్థికి ఏడాదికి 15 వేల రూపాయలు, ప్రతి ఇంటికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, మహాశక్తి పథకం కింద 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్క మహిళకు 1500 రూపాయలు, రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నిరుద్యోగులకు ఉద్యోగం వచ్చే వరకు నిరుద్యోగ భృతి కింద నెలకు 3 వేల రూపాయలు అందచేయడం జరుగుతుందన్నారు. కానున్న వచ్చే ఎన్నికల్లో తేదేపాను గెలిపించాలని వారు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో తేదేపా కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు, జె.సి అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## చెత్త తొలగింపు



చెత్తను తొలగిస్తున్న దృశ్యం

తాడిపత్రిఅర్బన్, మార్చి 5 ప్రభాతవార్త

పట్టణంలోని సిబి రోడ్డులోని ఎల్ఐసి కార్యాలయం వద్ద కొంత కాలంగా పేరుకపోయిన చెత్తను తొలగించారు. గతంలో మున్సిపల్ కమీషనర్ సహకారం లేకపోవంతో చెత్త నిల్వలు పేరుకపోవడం జరిగిందని టిడిపి కౌన్సిలర్లు పేర్కొన్నారు. స్వచ్ఛ తాడిపత్రి ధ్యేయంగా మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి సొంత ఖర్చుతో దాదాపు 8 ట్రాక్టర్లతో పాటు నలుగురు కూలీలను ఏర్పాటు చేసి తాడిపత్రి పట్టణమంతా శుభ్రంగా వుంచడం కోసం పేరుకపోయిన చెత్త నిల్వలను తొలగింపచేస్తున్నారు.

## ఇళ్ల పట్టాలు పంపిణీ



ఇంటి పట్టా పంపిణీ చేస్తున్న తహశీల్దార్, జెడ్‌పిటిసి

యల్లనూరు, మార్చి 5 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ జయప్రసాద్ ఆధ్వర్యంలో మంగళవారం లబ్దిదారులకు జగనన్న ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జెడ్‌పిటిసి భోగాతి ప్రతాప్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ప్రభుత్వ స్కీం కింద ఇళ్లు నిర్మించుకున్న వారికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రిజిస్ట్రేషన్ చేయించి వారికి సర్వ హక్కులు కల్పించారన్నారు. ఆ లబ్దిదారుడు ఆ ఇంటిని ఎవరికైనా అమ్ముకోవచ్చున్నారు. అనంతరం 50 మంది లబ్దిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇఓఆర్‌డి విజయశేఖర్‌నాయుడు, సూపరింటెండెంట్ రామచంద్రారెడ్డి, సీనియర్ అసిస్టెంట్ వాసుదేవరావు, విఆర్‌ఓలు వినోద్, మహితి, ఎంపిటిసి తిమ్మార్తి, ఉపసర్పంచు సూరి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీఆంజనేయస్వామికి ఆకుపూజలు

తాడిపత్రిరూరల్, మార్చి 5 ప్రభాతవార్త



మండలంలోని ఆలూరుకోనలో వెలసిన శ్రీకోనవీరాంజనేయస్వామి ఆల యంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాఘ మాసం పురస్క రించుకుని ఉద యం స్వామివారికి అభిషేకాలు, అర్చనలు, తదితర పూజలు నిర్వ హించారు. అనంతరం పలువురు భక్తులు స్వామివారికి ఆకుపూజలు చేయించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. అదేవిధంగా శ్రీరంగనాథస్వామి, శ్రీషిరిడిసాయి బాబాను దర్శించుకుని పూజలు నిర్వహించారు. హాజరైన భక్తులు అన్నదాన సత్రంలో భోజనాలు చేశారు.

## 11న నూతన మసీదు ప్రారంభోత్సవం

యాడికి, మార్చి 5 ప్రభాతవార్త

మండలంలోని పెద్దపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన మసీదును ఈ నెల 11వతేదీన ప్రారంభిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. అదేవిధంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. సాయంత్రం నమాజ్, మసీదు ప్రారంభోత్సవం, అనంతరం మత గురువుల చేత ఆధ్యాత్మిక ప్రసంగం నిర్వహించనున్నట్లు మసీదు కమిటీ సభ్యులు తెలిపారు.

## కాలనీలో పర్యటించిన హర్షవర్ధన్‌రెడ్డి



పథకాలను వివరిస్తున్న హర్షవర్ధన్‌రెడ్డి

యాడికి, మార్చి 5 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఆసుపత్రికాలనీలో యువనాయకులు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజల యోగక్షేమాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నుండి అందుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. వైసిపి ప్రభుత్వంతోనే సంక్షేమం సాధ్యమన్నారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైసిపిని మరోమారు గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఆయన వెంట మండల వైసిపి నాయకులు బాల రమేష్‌బాబు, తదితర నాయకులు, కార్యకర్తలు వున్నారు.

## జిల్లాలో నకిలీ ఓటర్లను తొలగించండి

- బీజేపీ ఎమ్మెల్సీ, విధాన పరిషత్ ప్రతిపక్ష నాయకుడు ఎన్.రవికుమార్



పత్రికాగోష్టిలో మాట్లాడుతున్న బీజేపీ ఎమ్మెల్సీ, విధాన పరిషత్ ప్రతిపక్ష నాయకుడు ఎన్.రవికుమార్

బళ్లారి, మార్చి05, ప్రభాతవార్త

బళ్లారి జిల్లాలో ఓటర్ల జాబితాలో నకిలీ ఓటర్లు సుమారు 92,817 మంది ఉన్నట్లు ఎన్నికల కమిషన్ పరిశీలన జరిపి సవరణ చేసిన కొత్త ఓటర్ల జాబితాను అంకె సంఖ్యల సమేతంగా ప్రకటించాలని విధాన పరిషత్ సభ్యుడు, పరిషత్ ప్రతిపక్ష నేత, బీజేపీ నాయకుడు ఎన్.రవికుమార్ ఆరోపించారు. జిల్లా బీజేపీ కార్యాలయంలో మంగళవారం పత్రికాగోష్టిలో మాట్లాడిన ఆయన విధానసౌధలో పాకిస్తాన్ జిందాబాద్ అంటూ నినాదాలు చేసిన ఘటనకు సంబంధించి పట్టుబడిన నిందితుల జాబితాలో మొదటి నిందితుడిగా రాజ్యసభ సభ్యుడు డా.సయ్యద్‌నాసీర్ హుసేన్‌ను చేర్చాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కేంద్ర ప్రభుత్వంపై పదేపదే పన్నుల వాటా డబ్బు అడుగుతూ విరుచుకుపడుతున్నారని, అయితే కర్ణాటకకు సంబంధించి ఎటువంటి పన్నుల బకాయిలు లేవని, అనవసరంగా ప్రజల్లో గందరగోళం సృష్టిస్తున్నారన్నారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల సంక్షేమానికి కేటాయించిన నిధులను గ్యారంటీ యోజనలకు ఉపయోగించుకుని దళితులకు అన్యాయం చేస్తున్నారన్నారు. భారతదేశం ప్రధాని మోదీ నాయకత్వంలో అభివృద్ధి చెందుతున్నది, ఆర్థిక స్థిరత్వంలో 5వ స్థానంలో ఉన్నదని తెలిపిన ఆయన, కాంగ్రెస్ ప్రభుత్వం కారణంగా కర్ణాటకలో శాంతిభద్రతలకు విఘాతం కలుగుతున్నదని ఆరోపించారు. బెంగళూరు రామేశ్వరి కెఫేలో జరిగిన బాంబు పేలిన ఘటన జరిగి వారం రోజులు కావొస్తున్నా ఇంతవరకు నిందితుడిని అరెస్టు చేయలేదని, పోలీసుల వైఫల్యం ఇందుకు కారణమని చెప్పారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బళ్లారి జిల్లాతో పాటు 24 ఎంపీ క్షేత్రాల్లో బీజేపీ అభ్యర్థులు విజయం సాధిస్తారని చెప్పారు. ఈ సందర్భంలో ఎమ్మెల్సీ వై.ఎం.సతీష్, హేమలతనాయక్, జిల్లా బీజేపీ అధ్యక్షుడు అనిల్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే గాలి సోమశేఖర్‌రెడ్డి, సోమశేఖర్‌గౌడ, హులుగప్ప, సుగుణ, వి.కె.బసప్ప, గాలి శంకరప్ప, డా.బి.కె.సుందర్, హెచ్.ఓబులేష్, మీడియా ఇన్‌చార్జి రాజీవ్‌తొగరి తదితర పదాధికారులు పాల్గొన్నారు.

## రాఘవేంద్ర కాలనీ రోడ్ల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భరత్‌రెడ్డిచే శంకుస్థాపన



రాఘవేంద్ర కాలనీ 2వ స్టేజీ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి

బళ్లారి, మార్చి05, ప్రభాతవార్త

నగరంలోని రాఘవేంద్ర కాలనీ 2వ స్టేజీ మెయిన్ రోడ్డుకు అనుసంధానం కల్పించే ఉప రోడ్ల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి భూమిపూజ చేశారు. 18వ వార్డు పరిధిలోని రోడ్ల అభివృద్ధి పనులు అతి త్వరలో పూర్తి చేస్తామని, పెండింగ్‌లో ఉన్న నగరంలోని ఇతర రోడ్లను కూడా వీలు వెంబడి టెండర్లు పిలిచి పనులు పూర్తి అయ్యేలా చేపడతామన్నారు. ఈ సందర్భంలో స్థానిక కార్పొరేటర్ ముల్లంగి నందీశ్, మేయర్ బి.శ్వేత, ఉప మేయర్ జానకమ్మ, హొన్నప్ప, మాజీ కార్పొరేటర్ కెర కోడప్ప తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ యువమోర్చాచే తిరంగా యాత్ర



బళ్లారిలో పంచమిత్ర ర్యాల ప్రదర్శన నిర్వహిస్తున్న దృశ్యం

బళ్లారి, మార్చి05, ప్రభాతవార్త

భారతీయ జనతా పార్టీ యువమోర్చా తరపున రాష్ట్రవ్యాప్తంగా తిరంగా శోభయాత్ర మంగళవారం నిర్వహించారు. అలాగే బళ్లారి నగరంలోని ఎస్‌జీటీ కళాశాల మైదానం నుంచి నగరంలోని దుర్గమ్మ గుడి సర్కిల్ వరకు ముగ్గుల శోభాయాత్ర నిర్వహించి, ఎస్‌జీటీ వద్ద ముగిసింది. కళాశాల మైదానం యువమోర్చా జిల్లా అధ్యక్షుడు ఎంఎస్ సిద్ధప్ప, యువమోర్చా రాష్ట్ర కార్యదర్శి ఏడివిస్వామి, యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.రాఘవేంద్ర చలవాడి, యువమోర్చా జిల్లా పదాధికారులు తిప్పేస, అజయ్, హితేష్, లాలస్వామి, యువమోర్చా నగర అధ్యక్షుడు అరుణ్ బాలచంద్ర, ప్రధాన కార్యదర్శి ఓంప్రకాష్, సుధాకర్, మండల కార్యదర్శులు సాగర్, వినోద్, గోవింద తదితరులు ఈ ఊరేగింపులో పాల్గొన్నారు.

## ప్రజా నాయకుడు కందికుంటను గెలిపించాలి

- ఇంటింటి ఎన్నికల ప్రచారంలో కందికుంట యశోధ దేవి



ప్రజలతో మాట్లాడుతున్న కందికుంట యశోధ దేవి

కదిరి, మార్చి 5 ప్రభాతవార్త

ప్రజా నాయకుడు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కందికుంట యశోధ దేవి ప్రజలను విజ్ఞప్తి చేశారు. మంగళవారం పట్టణంలోని 7వ వార్డులో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నిరంతరం ప్రజల కోసం వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న కందికుంట వెంకట ప్రసాద్‌కు ఓటు వేసి గెలిపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. వైకాపా ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సమస్యలు పోవాలంటే తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టాల్సిన అవసరం ఉందని, అందుకు సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. టిడిపి అధికారం చేపట్టిన తర్వాత సంక్షేమ పథకాలతోపాటు పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతారన్నారు. కదిరి నియోజకవర్గ ప్రాంతంలో ఉపాధి లేక ఇతర ప్రాంతాలకు వలస బాట పడుతున్నారని, కందికుంటను గెలిపిస్తే ఈ ప్రాంతానికి పరిశ్రమలు తీసుకొచ్చి ఉపాధి కల్పించే విధంగా చొరవ తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



ఆర్థిక సహాయం అందిస్తున్న బీజేపి నాయకులు

తనకల్లు, మార్చి 5, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని బూడిదగడ్డ వీధిలో నివాసం ఉంటున్న వెంకటరమణ అనే రైతు సోమవారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ విషయాన్ని స్థానిక బీజేపి నాయకులు దృష్టికి తీసుకుపోవడంతో బిజెపి ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు హసనాపురం చంటి వెంటనే స్పందించి రూ. 10వేలు ఆర్థిక సహాయం అందజేసి వారి పిల్లల చదువులకు సహాయం చేస్తామని మనోధైర్యాన్ని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజేపి మండల అధ్యక్షులు రాజన్న, మైనార్టీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బావఫక్రుద్దీన్, గిరిజన మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ, జానకిరామ్, మాజీ ఎస్సి మోర్చా జిల్లా కార్యదర్శి సురేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు వేమనారాయణ,జానకిరామ్, మల్లికార్జున, రమేష్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా టిబి, లెప్రసి అధికారులు



గృహ సర్వేలో పోలియో చుక్కలు తనిఖీ చేస్తున్న జిల్లా అధికారులు

నల్లచెరువు, మార్చి 5, ప్రభాతవార్త:

మండల కేంద్రలోని ఆరోగ్య కేంద్రం నందు మంగళవారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని పర్యటిస్తూ జిల్లా వైద్యాధికారులు డాక్టర్ తిప్పయ్య, సూపర్‌వైజర్‌లు శ్రీనివాసులు, లెప్రసి అధికారి, పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. నల్లచెరువు మెయిన్ రోడ్డులోని పోస్ట్ ఆఫీస్ పక్కన గృహాలను సందర్శించి చిన్న పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేశారా లేదా అని, గృహాలకు తనిఖీ చేసినట్లు మార్కింగ్ వేశారా లేదా అని పరిశీలించారు. అనంతరం పిహెచ్‌సిని తనీఖీ చేసి హాజరు రిజిస్టర్‌ను పరిశీలించారు. పిహెచ్‌సిలో గల క్షయ వ్యాధి



పిహెచ్‌సి నందు రిజిస్టర్లు తనిఖీ చేస్తున్న జిల్లా అధికారులు



జిల్లా అధికారులతో పిహెచ్ సిబ్బంది

మరియు కుష్ఠువ్యాధి మరియు కుష్టు వ్యాధి రిజిస్టర్‌లను తనిఖీ చేసి ల్యాబ్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి కల్పన, డాక్టర్ అలేఖ్య, సిహెచ్‌ఓ రామచంద్రారెడ్డి, లెప్రసి అధికారి రెడ్డికుమార్‌రెడ్డి, సూపర్‌వైజర్‌లు భారతి, సుధాకర్, ఎల్‌టి శంకర్, ఫార్మసిస్ట్ చిన్నయ్య, హెల్త్ అసిస్టెంట్‌లు సూర్యనారాయణరెడ్డి, ఏఎన్‌యం యోగేశ్వరీ, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు ఇతర పిహెచ్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

## ఈవిఎంలపై సమీక్ష సమావేశం

నల్లచెరువు, మార్చి 5, ప్రభాతవార్త:

కదిరి రెవెన్యూ డివిజన్ అధికారి వారి ఆదేశాల మేరకు మండలంలో ఉన్నటువంటి అన్ని పార్టీల, రాజకీయ నాయకులు నేడు 10 గంటలకు రెవెన్యూ డివిజనల్ కదిరి కార్యాలయం నందు సార్వత్రిక ఎన్నికలు 2024 ఎన్నికలపై అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందని నల్లచెరువు మండల తహసిల్దార్ రవికుమార్ మంగళవారం ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. కావున పత్రికా విలేకరులు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా అందరూ తప్పకుండా హాజరవ్వాల్సిందిగా తహసిల్దార్ కోరారు.



రవికుమార్

## తాగునీటి వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభం



వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న పొట్టా పురుషోత్తంరెడ్డి

అమడగూరు, మార్చి 5 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని శ్రీచౌడేశ్వరి ఆలయం ఆవరణలో మంగళవారం ఆలయ ధర్మకర్త పొట్టా పురుషోత్తంరెడ్డి ఆధ్వర్యంలో వాటర్‌ప్లాంట్‌ను ప్రారం భించారు. దాతలు బూడిదగడ్డపల్లి కొరటాల శేషాద్రిరెడ్డి, వనజారెడ్డి, మలక శివారెడ్డి, రాజారెడ్డి కుటుంబసభ్యుల సమక్షంలో వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభిం చారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వాటర్‌ప్లాంట్‌ను సద్వి నియోగం చేసుకోవాలన్నారు. ఎన్నో సంవత్సరాల నుండి ఆలయానికి వస్తున్న భక్తులు తాగునీటి కోసం ఎన్నో ఇబ్బందులు పడేవారని వారి ఇబ్బం దులను దృష్టిలో వుంచుకుని అమ్మవారి భక్తుల విరాళాలతో ఈ తాగునీటి వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభించామని ఆలయ ధర్మకర్త పొట్టా పురుషోత్తంరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో గాజులపల్లి బాలు, రవి, కర్ణాటక హీరో వెంకటేష్, డీలర్ ఆది, రవి, ఆర్‌ఎంపి డాక్టర్ సమరం పాల్గొన్నారు.

## కేంద్ర పథకాలతో రాష్ట్ర ప్రభుత్వం బిల్డప్

- బిజెపి మండల అధ్యక్షులు రంగారెడ్డి



ఓబుళదేవరచెరువు, మార్చి 5, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను రాష్ట్రంలో తామే ఇస్తున్నట్లు వైసిపి ప్రభుత్వం బిల్డప్ ఇస్తోందని బిజెపి మండల అధ్యక్షుడు రంగారెడ్డి వెల్లడించారు. సున్నంపల్లిలోని తన నివాసంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.... ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి పక్కాగృహం మంజూరు చేసిందన్నారు. పంటలను సాగుచేసుకునేందుకు పిఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకం ద్వారా ప్రతి రైతన్నకు రూ 6 వేలు మూడు విడతలుగా అందచేస్తున్నామన్నారు. రైతన్నల సంక్షేమం కోసం యూరియా, డిఏపి, కాంప్లెక్స్ ఎరువులను రాయితీతో ఇస్తున్నామన్నారు. రైతుల పొలాల్లో భూసార పరీక్షలు చేసి నేలను సారవంతం చేసుకునేందుకు సహకారం ఇస్తున్నామన్నారు. జలజీవన్ మిషన్ పథకం ద్వారా ప్రతి ఇంటికి కులాయి ద్వారా స్వచ్ఛ మంచి నీటిని అందిస్తున్నారు. రాష్ట్రంలో వేల కోట్లు ఖర్చు చేసి జాతీయ రహదారులను నిర్మించడం జరుగుతోందన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర సంక్షేమ, అభివృద్ధి కోసం కోట్లాది రూపాయలు నిధులు మంజూరు చేసినా అంతా తామే చేస్తున్నట్లు వైసిపి ప్రభుత్వం ప్రచార ఆర్భాటం చేస్తోందని విమరి ్శంచారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి క్షేత్రస్థాయిలో భారతీయ జనతా పార్టీని బలోపేతం చేస్తామన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు అశ్వర్థప్ప, ఉపాధ్యక్షుడు నాగప్ప, వెంకటరమణప్ప,దళిత మోర్చా నాయకులు కిష్టప్ప, కిసాన్ మోర్చా రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతులు ప్రధానం



బహుమతులు ప్రధానం చేస్తున్న దృశ్యం

కదిరి, మార్చి 5 ప్రభాతవార్త

ఎన్‌వైకె, అరుణ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీలలో విజయం సాధించిన క్రీడా కారులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌వైకె జిల్లా అడ్వైజ్ కమిటీ మెంబర్ శరత్‌కుమార్‌రెడ్డి, సొసైటీ అధ్యక్షులు రామలింగారెడ్డిలు పాల్గొని విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. విద్యతోపాటు క్రీడల్లో రాణించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సూర్య ప్రకాష్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శివయ్య సేవలు ఎనలేనివి



శివయ్య దంపతులను సత్కరిస్తున్న దృశ్యం

కదిరి, మార్చి 5 ప్రభాతవార్త

ఆర్టిసి డిపోలో టింబర్‌గా విధులు నిర్వహిస్తున్న శివయ్య శనివారం పదవి విరమణ చేసిన సందర్భంగా ఆయనను ఆర్టిసి ఉద్యోగులు ఎన్ఎంయుఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు హరిమోహన్ తదితరులు ఘనంగా సత్కరించారు. శివయ్య సేవలు ఎనలేనివని వారు కొనియాడారు. ఈ సందర్భంగా పదవి విరమణ చేసిన శివయ్య మాట్లాడుతూ.. 35 సంవత్సరాలుగా పుట్టపర్తి, కదిరి డిపోలో విధులు నిర్వర్తించానని, తనకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టిసి ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ

తాడిపత్రిఅర్బన్, మార్చి 5 ప్రభాతవార్త



యువనాయకులు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి జన్మదినం పురస్కరించుకుని వైసిపి నాయకులు స్థానిక ప్రభుత్వాసుపత్రిలోని రోగులకు మంగళవారం పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. అనంతరం మహాత్మాగాంధీ ఆర్యవైశ్య సేవా సమితి ఆధ్వర్యంలో రోగులకు అల్పాహారం అందచేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అల్పాహారం పంపిణీ చేస్తున్న దృశ్యం

